# 12. धरती के सवाल अंतरिक्ष के जवाब

**विधा: साक्षात्कार** **लेखक : संकलित**

**अब्दुल कलाम**



**కలయిక:** తమిళనాడులో రామేశ్వరంలోని వీధుల్లో వార్తాపత్రికలు అమ్మే ఒక పేదకుర్రాడు గొప్ప వైజ్ఞానికుడు, భారతదేశానికి రాష్ట్రపతి అవుతాడని ఎవరూ కలలో కూడా ఊహించి ఉండరు. కానీ, ఆ కుర్రాడు తన ప్రతిభాపాటవాలు, శ్రద్ధాసక్తులతో ప్రపంచంలో మనిషికి ఏదీ అసాధ్యం కాదని నిరూపించాడు. మనసుంటే మార్గముంటుందన్నట్లు... మనసులో కోరిక ఉంటే మార్గం దానంతట అదే లభిస్తుందని నిరూపించాడు. ఆ కుర్రాడు మరెవరో కాదు.. మన మాజీ రాష్ట్రపతి, మిసెయిల్ మ్యాన్ 'భారతరత్న' అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్.

రాష్ట్రపతి కార్యాలయం తరపున కొంతమంది విద్యార్థులు ఆయన ఇంటర్వ్యూ తీసుకున్నారు. అందులోని కొన్ని విశేషాలు...

**విద్యార్థి:** మన దేశంలో మహమ్మారిలా వ్యాపించి పెరిగిపోతున్న జనాభా, ఇతర సమాజ సమస్యల నుంచి దేశాన్ని కాపాడటానికి మా విద్యార్థులు ఏం చేయగలరు?

**కలామ్:** మనదేశంలో పెరుగుతున్న జనాభా, ఇతర సమాజ సమస్యలు అని రెండు అభిప్రాయాలు లేవు. కాని ప్రపంచం మొత్తంలో 40% యువశక్తి ఉన్న దేశం.. భారతదేశమని మర్చిపోకూడదు. భారత్‌లో మహిళా సాక్షరత ఎక్కడైతే అధికంగా ఉందో ఆ ప్రాంతంలో జనాభా పెరుగుదలను నియంత్రించామని నిజనిర్ధారణ అయింది. ఒక్కో విద్యార్థి కనీసం చదువురాని అయిదుగురు మహిళలకు చదువు నేర్పించాలి. అలాగే వారికి సమాజంలోని సమస్యలను చెప్పండి. నేటి మహిళలు ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారో వారికి వివరించండి.

**విద్యార్థి:** భారత రాష్ట్రపతైన మీరు బాలకార్మిక సమస్యలు లేకుండా ఉండటానికి ఎలాంటి సలహా ఇస్తారు?

**కలామ్:** చట్టానికి వ్యతిరేకంగా బాలకార్మికులతో పనిచేయించడం నేరం. ఈ దశాబ్దం చివరికైనా దీన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రయత్నించాలి. భారతదేశ పార్లమెంటు కూడా రాజ్యాంగ సవరణ చట్టం 2002 ద్వారా 6 నుంచి 14 ఏళ్ల పిల్లలు చదువుకునే మౌలిక అధికారం ప్రకటించింది.

పిల్లల సంరక్షకులను (తల్లిదండ్రుల్ని) మద్యపానం నుంచి విముక్తిచేసే ఉద్దేశంతో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. వయోజన విద్యాబోధన ద్వారా వాళ్లని విద్యావంతులు చేయడానికి ప్రయత్నించాలి.

ఇలాంటి సమస్యకు మూడు వేర్వేరు ఉపాయాలు ఉన్నాయి:

www.eenadupratibha.net

1. పిల్లలు స్వయంగా చదువుమీద శ్రద్ధ చూపించడం.
2. తల్లిదండ్రులను చదివించడం.
3. పిల్లలతో పనిచేయించుకునే యజమానుల్లో ఆత్మనియంత్రణ ప్రవృత్తిని వికసింపజేసి ఆ పిల్లలని తమ పిల్లల మాదిరి చూసుకునేలా చేయడం.

**విద్యార్థి:** నేడు అవినీతి, సమాజంలోని అన్ని రంగాల్లో వ్యాపించి ఉంది. విద్యార్థి సంఘాలు 2020 నాటికి వీటిని రూపుమాపడానికి ఏమిచేయాలి?

**కలామ్:** సమాజంలోని అవినీతిని దూరం చేయడానికి పెద్ద విప్లవం అవసరం. ఈ విప్లవం మీ ఇంటి నుంచి, మీ విద్యాలయాల నుంచి ప్రారంభం కావాలి. ఈ అవినీతిని నిర్మూలించడంలో నా దృష్టిలో కేవలం మూడురకాల వ్యక్తులు సహాయం చేయగలరు. వారు తల్లి, తండ్రి, ప్రాథమిక విద్యాలయాల్లోని గురువు. వీరు పిల్లలతో విశ్వసనీయత, నిజాయితీకి సంబంధించిన పాఠాలు చదివించినట్లయితే, అలాంటి వారిని ఎవ్వరూ కదిలించలేరు. కాబట్టి ప్రతి ఇంటిలో ఇలాంటి విప్లవం రావాల్సిన అవసరం ఉంది. ఎప్పుడూ సమాజంలోని చెడును తొలగించాలి. నిజాయితీతో జీవితాన్ని గడుపుతామని, ఇతరులకు ఆదర్శంగా ఉంటామని మీరందరూ సంకల్పించాలి.

**విద్యార్థి:** పెద్దలు ఎప్పుడూ పిల్లలకు ఉపదేశాలు చేస్తారు. కొందరు క్రమశిక్షణతో ఉండాలని, మరికొందరు బాగా చదవమని చెప్తారు. కొంతమంది నిజాయితీగా, నమ్మకస్తులుగా ఉండమని, బాగా శ్రమించండి అని చెబుతుంటారు. వీటిని పాటించడం మంచిదే కాని, ఒక విద్యార్థికి ఉండాల్సిన గొప్ప గుణం ఏమిటి?

**కలామ్:** ఒక విద్యార్థికి అన్నింటి కంటే ముఖ్యంగా ఉండాల్సిన ఒక గొప్ప లక్షణాలు... తన పట్ల నమ్మకం, ఇతరుల పట్ల గౌరవం. ఈ గుణాలు నిస్సందేహంగా మిమ్మల్ని ఆదర్శపౌరులుగా తీర్చిదిద్దుతాయి.

**విద్యార్థి:** చివరి ప్రశ్న. ఒక విద్యార్థిగా నేను అభివృద్ధి చెందుతున్న భారతదేశపు స్వప్నాన్ని సాకారం చేసే దిశగా ఎలా తోడ్పడగలను?

**కలామ్:** ఒక విద్యార్థిగా మీరు ఏ తరగతిలో చదువుతున్నారో అందులో బాగా కష్టపడండి. మీ జీవితంలో మొదట లక్ష్యాన్ని ఎన్నుకోండి. దాన్ని పొందడానికి కావలసిన జ్ఞానాన్ని సంపాదించండి. బాధలను జయించండి. ఎప్పుడూ మంచి, గొప్ప పనులు చేయడానికి ప్రయత్నించండి. దాంతోపాటు నైతిక విలువలు పొందండి. విద్యార్థులు ఎప్పుడూ కష్టపడాలి. సెలవు దినాల్లో పేద, బడుగు వర్గాలైన విద్యార్థులకు చదువు చెప్పాలి. వారి జీవితానికి ఒక లక్ష్యాన్ని ఇవ్వాలి. మనం చేసే పనులు మనదేశాన్ని అభివృద్ధి, సమృద్ధి పథంలోకి తీసుకెళ్లగలవు. మనం విజయులమవుతాం. (ఏపీజే అబ్దుల్ కలామ్)

www.eenadupratibha.net

# टेसी थॉमस

## ముఖాముఖి:


టెస్సీథామస్

చాలా కష్టంతో నాకు టెస్సీథామస్‌తో ముఖాముఖి లభించింది. నేను ఉదయాన్నే హైదరాబాద్‌లోని డిఫెన్స్ క్వార్టర్స్‌లో ఉన్న వారి ఇంటికి చేరాను. కాలింగ్‌బెల్ కొట్టిన వెంటనే జరీ చీరలో భారతీయ సంస్కృతి నిండిన టెస్సీథామస్ నవ్వుతూ నాకు స్వాగతం పలికారు. మొదటి చూపు లోనే నేను వారి నిరాండంబరతకు ప్రశంసకుడనయ్యాను. వారి ఇంటిలో చూస్తే అన్నీ బహుమతులే, అన్నీ సన్మానాలే. కానీ వాటన్నింటిలో ప్రత్యేకమైంది వారు ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడు కళాశాలవారు ఇచ్చిన ఏనుగు బొమ్మ ఉన్న స్మారకం. కేరళలోని అలప్పుఝాలో వారు చదువుకున్నారు. అక్కడే ఆవిడ జన్మించారు. రక్షణ విభాగంపై ఉన్న శ్రద్ధతో, దృఢ నిశ్చయంతో ఆ రంగంలో విజయ శిఖరాలను నిర్మించారు. డీఆర్‌డీవోలో 'అగ్ని-5' కార్యక్రమాన్ని నిర్దేశించారు. వారు దేశంలోని మొదటి మిసాయిల్ ప్రాజెక్టులో మొదటి మహిళగా గౌరవాన్ని పొందారు. రండి. వారి గురించి తెలుసుకుందాం...

**ముఖాముఖీ కర్త:** మీరు మీ ప్రారంభ జీవితం గురించి వివరిస్తారా?

**టెస్సీథామస్:** నాకు చిన్నతనం నుంచి ఏదైనా భిన్నంగా చేయాలని కోరిక. నేను అంతరిక్షం గురించి కలలు కన్నాను. ఈ కారణంగా నేను గణితం, సైన్స్‌కు సంబంధించిన విషయాలను ఆపాదమస్తకం నింపుకున్నాను. దీనికి నా పాఠశాల, అధ్యాపకుల సహకారం ఉంది. ఉపాధ్యాయుల సహకారంతో నిజమైన శ్రద్ధ ఉంటే విజయశిఖరాలను పొందగల్గుతాం.

**ముఖాముఖీ కర్త:** మిమ్మల్ని ఎవరైనా 'మొదటి మిసైల్ ఉమెన్' లేదా 'అగ్నిపుత్రి' అని పిలిస్తే మీకు ఎలా అనిపిస్తుంది?

**టెస్సీథామస్:** నాకు అమితానందంగా ఉంటుంది. నాకు వర్ణించడానికి మాటలు రావు. 1984లో డీఆర్‌డీవో ద్వారా దేశవ్యాప్తంగా పదిమంది యువశాస్త్రవేత్తలను ఎన్నుకున్నారు. వారిలో నేను ఒకరిని. ఆరోజు నా సంతోషానికి హద్దులేదు. నా కలలకు రెక్కలు వచ్చినట్లు అనిపించింది. అగ్ని మిసైల్ ప్రాజెక్టులో ఉండి ఎంత ఆనందాన్ని పొందానో... నాకు ఎప్పటికీ గుర్తు ఉంటుంది.

**ముఖాముఖీ కర్త:** మీరు ఎవరిని ఆదర్శంగా అనుకుంటారు?

**టెస్సీథామస్:** ఈ రోజు ఇక్కడ అంతరిక్ష విజ్ఞానం, మిసైల్ సందర్భం వచ్చినప్పుడు అందరి మనసులో ఒకటే పేరు మారుమోగుతూ ఉంటుంది. అది ఏపీజే అబ్దుల్‌కలామ్ ఆయన దేశానికే కాదు మొత్తం ప్రపంచానికే ఆదర్శం. ప్రపంచ పటంలో భారతదేశం అత్యున్నత స్థానం పొందడానికి ఆయన చేసిన కృషి అభినందనీయం. దానికి భారతీయులంతా రుణపడి ఉంటారు.

www.eenadupratibha.net

ఆయన నా గురువు అని గర్వంగా చెప్పుకుంటాను. (డీఆర్‌డీవోలో ఏపీజే అబ్దుల్ కలామ్ గారి నేతృత్వంలో టెస్సీ థామస్ పనిచేశారు) ఆయన ప్రేరణతో నాకు “అగ్నిపంఖ్” ఇచ్చారు. ఆయన అప్పుడూ, ఇప్పుడూ గొప్పవారే. ఎప్పటికీ గొప్పవారుగానే ఉంటారు. ఆయన నాయకత్వం అద్భుతమైంది. ఆయన నాకు ఆదర్శం అని చెప్పడంలో గర్వపడతాను.

**ముఖాముఖీ కర్త:** పిల్లలకు మీరు ఇచ్చే సలహా ఏమిటి?

**టెస్సీథామస్:** శ్రద్ధగా చదవండి, కష్టపడండి, లక్ష్యాలను పొందేవరకు ఆగకండి. మీకు ఇష్టమైన దానిలో మీ మనసుని, ప్రాణాన్ని లగ్నం చేయండి. నడుం బిగించి పనిచేయండి. విజయం తప్పక మిమ్మల్ని వరిస్తుంది.

prepared by

**- B.Rama Mohan,**

M.A., M.Phil., (Phd) in Hindi

www.eenadupratibha.net